06ATP27_06ATP27.qxd 25-11-2023 PM 10:49 Page 1



# గుంతలకు మట్టి వేయలేని అసమర్థ ప్రభుత్వం

- సమాధానంతో రోడ్డు మరమ్మత్తులు చేపడతాం
- తేదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత

పెనుకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త


రోడ్డు గుంతలను పరిశీలిస్తున్న సవిత


మాట్లాడుతున్న సవిత

గుంతలకు మట్టి వేయలేని అపసమర్థ ప్రభుత్వం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి సవిత అన్నారు. శనివారం పట్టణంలోని కోనాపు రంకు వెళ్లే రోడ్డు గుంతలను టిడిపి నాయకులు, కార్యకర్తల తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నారాయణమ్మ కాలనీకి వెళ్లే దారిలో స్కూల్స్, కాలేజీలున్నాయన్నారు. ఈరోడ్డులో నిత్యం వాహనదారులతో రద్దీగా ఎక్కువగా ఉంటుందన్నారు. గుంతల మయమై ప్రజలు, వాహనదారులు ప్రయాణించేందుకు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ రోడ్డులో ప్రమాదాలు చోటు చేసుకుని కొందరికి కాళ్లు చేతులు విరిగిపోయిన ఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే గుంతలో రోడ్డు భవనాల శాఖ మంత్రిగా పని చేసిన పెనుకొండ నియోజకవర్గం వ్యాప్తంగా రోడ్ల దుస్థితి మారలేదన్నారు. ఎమ్మెల్యే ఇంటికి కూతవేటు దూరంలో ఉన్న కోనాపురం రోడ్డు గుంతలకు మట్టి వేసిన పాపాన పోలేదన్నారు. గ్రామస్తులందరూ కలిసి చందాలు వసూలు చేసి శ్రమదానంతో రోడ్డు మరమ్మత్తులు చేపడతామని ఆమె తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వై ఏపి నీడ్స్ జగన్

అగళి, నవంబర్ 25 ప్రభాతవార్త


వైఎపినీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న కన్వీనర్

హెచ్‌డి హల్లి ఉల్లెకెర పంచాయితీ పరిధిలోని సచివాలయం వద్ద వై ఏపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని ఎంపిపి రేణుకా కామరాజు, కన్వీనర్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా జగన్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని చూసి మ రోసారి జగన్‌ను ఆశీర్వదించాలని వైఎపి నీడ్స్ జగన్ తప్పకుండా జగన్ మరోసారి అవసరమని ఎంపిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ శివన్న, సింగిల్ విండో అధ్యక్షులు జయరామ్, సోషల్ మీడియా కన్వీనర్ నారాయణ , మండల ఉపాధ్యక్షులు విమల ఆరాధ్య, హనుమంతరాయ, గుండా, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డెన్ పాఠశాల విద్యార్థులు జాబితా తనిఖీ

అగళి, నవంబర్ 25 ప్రభాతవార్త

అగళి వెనుకబడిన తరగతుల హాస్టల్ బాషా శనివారం ఇరిగేపల్లి ఉన్నత పాఠశాలకు వెళ్లి జగనన్న విద్యా దీవెన వివరాలను పాఠశాలలో ఉపాధ్యాయును లెతుసుకున్నారు. ఎంత మంది విద్యార్థులకు విద్యా దీవెన వస్తోందని, ఇంకెందరికి రావాలని తదితర వివరాలను మండలంలోని పాఠశాలకు వెళ్లి వివరాలు సేకరిస్తున్న తెలిపారు.

# అర్ధరాత్రి గుడిసెపైకి దూసుకెళ్లిన కారు

- గుడిసె ముందు నిద్రిస్తున్న మరళి మృతి
- ఇద్దరికి గాయాలు ఆసుపత్రికి తరలింపు

అగళి, నవంబర్ 25 ప్రభాతవార్త


గుడిసెపైకి దూసుకెళ్లిన కారు దృశ్యం

వంండల్ల పరిధి లోని పి.బ్యాడిగెరకు కూతవేటు దూరంలో కర్ణాకట రాష్ట్ర గ్రామమైన కెంపర్ల హట్టి వద్ద శుక్రవారం అర్ధరాత్రి 12:30 ప్రాంతంలో బా్యడెరగ పక్క నుంచి శిరా వైపు వెళ్తున్న టిఎస్ కారు గుడిసెపైకి దూసుకెళ్లడంతో మురళీ(22) అక్కడికక్కడే మృతి చెందాడు. గుడిసెలో నిద్రిస్తున్న చంద్రప్ప, శ్రీరందగ అనే ఇద్దరికి గాయాలు కావడంతో కర్ణాటక రాష్ట్రం శిర ఆసుపత్రికి తరలించారు. పి.బ్యాడిగెర ఆం ధ్ర పంచాయితీ కేంద్రానికి కెంపర్ల హట్టి 200 మీటర్ల దూరం ఉంటుంది. హైవే పనులు పి.బ్యాడిగెర వరకు పూర్తి అయింది. కెంపర్ల హట్టి వద్ద పనులు పూర్తి కాకపోవడం, అక్కడ రోడ్డు గుంతలుగా ఉండటంతో స్పీడుగా పోతున్న గారు గుడిసెపైకి దూసుకెళ్లడంతో ఘోర సంఘటన జరిగింది. ఆంధ్ర ప్రాంతంలో హై రోడ్డు పూర్తి అయినట్లు బో ర్డు కానీ, ఇది సరిహద్దుప్రాంతమని ఎలాంటి బో ర్డు పెట్టలేదని ఎంపిటిసి కుమారుడు సురేష్ అన్నారు. ఇక్కడ రోడ్డు పూర్తి అయినా అక్కడ ఇంత వరకు హైవే రోడ్డు పనులు ప్రారంభం కాకపోవడంతోతరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని సురేష్ అన్నారు. సత్వరమే పనులను పూర్తి చేసి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు.

# వైద్యుల నిర్లక్ష్యంతోనే బాలింత మృతి

- టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత

పెనుకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త


మాట్లాడుతున్న సవిత

వైద్యుల నిర్లక్ష్యంతోనే బాలింత మృతి చెందిందని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని తన కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వాసుపత్రిలో సరైన వైద్య సౌకర్యాలు లేవన్నారు. వైసీపీ ప్రభుత్వం మెరుగైన వైద్యసేవలో అందిస్తామని గొప్పలుచెప్పుకుంటోందని ప్రసవానికి వచ్చే గర్భిణీల ప్రాణాలు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైనవైద్యం అందుతుం దన్న నమ్మకంతో ప్రజలు వస్తారని ప్రసవానికి వచ్చిన గర్భిణీ జబీనా మగ శిశువుకు జన్మనిచ్చి మృత చెందడం శోచనీయమన్నారు. ప్రసవం అనంతరం తీవ్ర రక్తస్రావంతో ఆరోగ్య పరిస్థితి విషమించిందన్నారు. వైద్యుల సూచన మేరకు ప్రాంతాలకు హిందూపురం, అనంతపురం, బెంగుళూరులో తరలిం చారు అన్నారు. ఈ నేపథ్యంలో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందడం ముమ్మాటికీ వైద్యుల నిర్లక్ష్యమే కారణమన్నారు. ముమ్మాటికి ప్రభుత్వం నిర్లక్ష్యమని మితిమీరిన అనారోగ్యమైతే ఎవరు ఏమి చేయలేరని, అయితే వైద్యుల సక్రమంగా పనిచేసేఉంటే ఇలాంటి సంఘటన చోటుచేసుకోవన్నారు. బాధిత కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీలో లేని జబ్బుల చికిత్సలకు ఆదుకొంటున్న సీఎంఆర్ఎఫ్ సాయం

-చెక్కుల పంపిణీలో ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త


చెక్కును అందిస్తున్న ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి

వైఎస్సార్ ఆరోగ్యశ్రీలో లేనటువంటి జబ్బులకు చికిత్స చేయించుకున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా అందిస్తున్న సాయం ఆదుకొంటోందని ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి అన్నారు. వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలోని తన స్వగృహంలో శనివారం ఆయన వివిధ మండలాలకు చెందిన లబ్దిదారులకు 3.55 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ సాయం చెక్కులను అందజేశారు. బెలుగుప్ప మండలం దుద్దేకుంట గ్రామానికి చెందిన గడిపూటి రమాదేవికు 90 వేల రూపాయలు, విడపనకల్లు మండలం కడదరబెంచి గ్రామానికి చెందిన అరుడప్పగారి రాజమ్మకు 65 వేల రూపాయలు, గుంతకల్లు పట్టణం పాత గుంతకల్లుకు చెందిన తుంగా భాగ్యలక్ష్మికు 2 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. వీరు అనారోగ్యం బారినపడి వేరు వేరు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోగా ఆ చికిత్సకు అయిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు చేయాలని బాధితులు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ద్వారా దరఖాస్తు చేసుకోవడంతో సాయం మంజూరు అయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సాయం ఎందరో జీవితాలకు భరోసా ఇస్తుందంటూ సీయం వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ సాయం అందుకున్న లబ్దిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డికు జీవితాంతం రుణపడిఉంటామని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విడపనకల్లు మాజీ ఎంపీపీ రమణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ రమణయాదవ్, జె.రాంపుర ం సర్పంచ్ తిరుపాల్ యాదవ్, డీసీఎంఎస్ మాజీ ఛైర్మెన్ జయచంద్రనాయుడు, వైసీపీ నాయకులు దుద్దేకుంట సూరి, తిప్పారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నాడు-నేడు కింద జిల్లాలో 1,031 అంగన్‌వాడీల్లో మౌళిక వసతుల కల్పన..!

-మదర్ కమిటీలు ప్రతిపాదనలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తే నిధుల విడుదల-సమగ్రశిక్ష అభియాన్ జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ వరప్రసాదరావు-ఉరవకొండ సెక్టార్‌లో అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లకు శిక్షణ

ఉరవకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త


శిక్షణ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎస్ఎ అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ వరప్రసాదరావు

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మన అంగన్‌వాడీ నాడు-నేడు కార్యక్రమం ద్వారా జిల్లాలో 1,031 అంగన్ వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, తాగునీరు, రంగులు వేయడం, ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్ల లాంటి మౌళిక వసతుల కల్పనతోపాటు మైనర్ రిపేర్లు చేపట్టడం జరుగుతుందని సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా అడిషనల్ కో ఆర్డినేటర్ వరప్రసాద్‌రావు తెలిపారు. పట్టణంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో శనివారం ఉరవకొండ సెక్టార్ పరిధిలోని అంగన్ వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లకు శిక్షణా కార్యక్రమం ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ డా॥బి.ఎన్.శ్రీదేవి అధ్యక్షతన జరుగగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వరప్రసాద్‌రావు మాట్లాడుతూ నాడు-నేడు పనులు చేపట్టడానికి మదర్ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని వారిపైన సూపర్ వైజర్లు, ఫీల్డ్ ఇంజనీర్లు పనులను పర్యవేక్షిస్తారన్నారు. మదర్ కమిటీల ద్వారా ఎస్ఎస్ఎ డీఈఈకు అంగన్‌వాడీల్లో అవసరాలపై ప్రతిపాదనలు పంపాల్సి ఉంటుందన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్, ఎస్ఎస్ఎ డీఈఈ ప్రతిపానలను పరిశీలించి ఆమోదం తెలుపుతారన్నారు. ప్రభుత్వం అందించే నిధులు అంగన్‌వాడీ కార్యకర్త, మదర్ కమిటీల జాయింట్ అకౌంట్ ద్వారా జరుగుతాయన్నారు. ఉరవకొండ సెక్టార్ పరిధిలో 170 అంగన్‌వాడీ కేంద్రాల్లో 510 పనులను గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో బెలుగుప్ప మండలంలో 108, ఉరవకొండ మండలంలో 103, కూడేరు మండలంలో 99, వజ్రకరూరు మండలంలో 107, విడపనకల్లు మండలంలో 97 పనులు ఉన్నాయన్నారు. అందులో 97 టాయిలెట్లు, 153 తాగునీటి అవసరాలు, 148 మరమ్మతులు, 112 పేయింటింగ్ పనులు ఉన్నాయన్నారు. మదర్ కమిటీలు సమావేశాలు పెట్టి ప్రతిపాదనలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని ఆ పనులు ఆమోదం పొందిన తరువాత నిధులు జాయింట్ ఖాతాలో జమ అవుతాయని ఆ తరువాత పనులు ప్రారంభించాల్సి ఉంటుందన్నారు. పనుల్లో ప్రభుత్వం సూచించిన కంపెనీలకు చెందిన వస్తువులనే వినియోగించాల్సి ఉంటుందని వివరించారు. ఈ సమావేశంలో నోడల్ ఆఫీసర్ వనజ, ఎంఈఓ ఈశ్వరప్ప, ఏఈఈ పవన్, మంజునాథ్, సూపర్‌వైజర్లు రాజమ్మ, తిరుపాల్‌బాయి, రబియా, విజయ, రాజేశ్వరి, హసీనా, అరుణ, పద్మ, సురేఖ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మినరసింహుని ప్రాకారోత్సవం

ఉరవకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త


శ్రీవారి ప్రాకారోత్సవం జరుగుతున్న దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శుభకృత్ నామ సంవత్సరం కార్తీక త్రయోదశి శనివారం సాయంత్రం శ్రీవారి ప్రాకారోత్సవం కన్నుల పండువగా వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి చ్చన అనంతరం ప్రధానాల యం చుట్టూ ప్రదిక్షిణలు నిర్వహించారు. వివిద ప్రాంతాల నుండి పెద్దఎత్తు న తరలివచ్చిన భక్తులు కొండపైన శ్రీవారిని కొండకింద శ్రీ ఉద్భవలక్ష్మి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి తలనీలాలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకోగా భక్తులకు ప్రసాదం పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్ నందు రాజ్యాంగ దినోత్సవం

అమరాపురం,నవంబర్ 25,ప్రభాతవార్త:


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

అమరాపురం మండలం ఏపీ మోడల్ స్కూల్ నందు రాజ్యాంగ దినోత్సవాలను కళాశాల ప్రిన్సిపల్ జి.ఓబులవతి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన,వకృత్వ,క్విజ్ వంటి కార్యక్రమాలను నిర్వహించారు.పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు జల్లి వేణుగోపాల్,సంజన్న,సల్మా బేగం పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారత రాజ్యాంగం యొక్క విశిష్టతను అధ్యాపకులు వివరించారు.విద్యార్థులు తమ యొక్క మేధాశక్తిని పరిశీలించుకోవడానికి ఏర్పాటు చేసిన వివిధ పోటీ పరీక్షల్లో విజేతలకు ప్రిన్సిపల్ ఈధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు.

# విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

- కమీషనర్ శ్రీనివాసులు

గుత్తి, నవంబర్ 25 ప్రభాతవార్త


సచివాలయం తనిఖీ చేస్తున్న దృశ్యం

వార్డు సచివాలయాల్లోని సిబ్బంది తమ విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు హెచ్చరించారు. శనివారం ఆయన 3,5,6,7,9,10,12 సచివాలయాలను తనిఖీ చేశారు. ఇరువురు కార్యదర్శులకు షోకాజు నోటీసులు ఇవ్వగా మరో 13 మందికి మెమో దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా సెలవుపై వెళ్లడం అటెండెన్స్, మూమెంట్ రిజిస్టర్ నిర్వహించకపోవడం, ప్రభుత్వ పథకాల పట్ల అలసత్వం ప్రదర్శించడం సహించమన్నారు. ఈ మేరకు కార్యదర్శులు విజయలక్ష్మి, గంగాభవానిలకు షోకాజు నోటీసులు ఇస్తూ మరో 13 మందికి మెమోలు అందచేశారు.

# నాటకీయ పక్కీలో మున్సిపల్ గదుల వేలం నిర్వహణ

గుత్తి, నవంబర్ 25 ప్రభాతవార్త


టెండర్ నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ గదుల వేలంకు గాను శనివారం నిర్వహించిన టెండర్లను అధికారపార్టీ సహకారంతో నాటకీయ పక్కీలో పాత దుకాణదారులే మళ్లీ దక్కించుకున్నారు. వివరాలు ఇలా వున్నాయి. పాతిక సంవత్సరాలు పూర్తయి మున్సిపల్ దుకాణాలను శనివారం కార్యాలయంలో వేలం నిర్వహించారు. వీటిలో రెండు దుకాణాల వేలం రద్దు కాగా మరో 12 దుకాణాలకు వేలం నిర్వహించారు. 12 దుకాణాలకు గతంలో ఏడాదికి 78971 ఆదాయం వస్తుండగా ప్రస్తుతం 89779 ఆదాయం లభించింది. దాదాపు 13 వేల ఆదాయం మున్సిపాలిటీకి సమకూరింది. బహిరంగంగా వీటి అద్దె లక్షల్లో వుంటుందని బహిరంగసత్యం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు, ఆర్ఓ వెంకటరెడ్డి, ఆర్ఐలు షెక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు నిందితులు అరెస్ట్

గుత్తి, నవంబర్ 25 ప్రభాతవార్త


నిందితులను అరెస్ట్ చేసిన దృశ్యం

ఒక వ్యక్తిని ఆర్థిక లావాదేవీల కారణంగా ఫిస్టల్‌తో బెదిరించిన కేసులో ఇదివరకే ఇరువురు నిందితులను జిల్లా ఎస్పి ఆధ్వర్యంలో అరెస్ట్ చేయగా మరో ముగ్గురు నిందితులను శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం సాయంత్రం అర్బన్ పోలీసు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిఐ వెంకటరామిరెడ్డి వివరాలు వెల్లడించారు. నంద్యాల జిల్లా ప్యాపిలికి చెందిన సుధాకర్ అనే వ్యక్తికి గుత్తి మండలం తురకపల్లి గ్రామానికి చెందిన జయకృష్ణారెడ్డి, ఎర్రగుడికి చెందిన ప్రశాంత్‌నాయుడులకు ఆర్థిక లావాదేవీలు ఉండేవి. ఈ వ్యవహారంలో మనస్పర్థల కారణంగా సుధాకర్‌ను ఫిస్టల్‌తో కాల్చి చంపుతామని బెదిరించారు. ఈ సంఘటనలో ఇరువురు ముద్దాయిలను గతంలో అరెస్ట్ చేయగా ప్రస్తుతం జయకృష్ణారెడ్డి, ఉత్తరాదికి చెందిన సురేంద్రపాశ్వాన్, శ్యాంసింగ్‌లను అరెస్ట్ చేసినట్లు సిఐ వివరించారు. ఈ సమావేశంలో ఎస్ఐ నబీరసూల్, సిబ్బంది పాల్గొన్నారు.

# పురాతన కట్టడాలను పరిరక్షించాలని భారీ ర్యాలీ

గుత్తి, నవంబర్ 25 ప్రభాతవార్త



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రపంచ పురావస్తు వారోత్సవాలను పురస్కరించుకుని గుత్తి పట్టణంలో శనివారం ఏపి టూరిజం, పురావస్తు, ఇంటాక్ సంస్థ, గుత్తికోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక హంపన్న సమాధి నుండి గాంధీచౌక్, చర్చి మీదుగా కోట వరకు వందలాది మంది విద్యార్థులతో ర్యాలీ చేశారు. ఫిరంగుల వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ దేశంలో రెండవ అతిపెద్ద కోట గోడ కలిగిన గుత్తికోట పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం జిల్లా అధికారి నాగేశ్వర్‌రెడ్డి, ఇంటాక్ ప్రెసిడెంట్ రామ్‌కుమార్, గేట్స్ కరస్పాండెంట్ వికె పద్మావతి, వైకాపా కన్వీనర్ హుసేన్‌పీరా, నాయకులు విరూపాక్షిరెడ్డి, జిలాన్, విజయభాస్కర్, ఇస్మాయిల్, రాజశేఖర్‌రెడ్డి, శివ, కాశీరావు, పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

గుత్తి, నవంబర్ 25 ప్రభాతవార్త


విద్యార్థులు హాజరైన దృశ్యం

నేటి ఆధునిక పోటీల్లో ప్రతి విద్యార్థి తమ సాంకేతిక నైపుణ్యత పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా వుందని శ్రీనివాస రాజన్ పేర్కొన్నారు. గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం డిజిటల్ టెక్నాలజీ, ఇండస్ట్రీ ఎక్స్‌పెక్టేషన్ అన్న అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుదూ ఇండస్ట్రీ 4.0 సోషల్ మీడియా, క్లౌడ్ కంప్యూటరీ, ఐఒటి, డేటా పరిశీలన తదితర అంశాలను వివరిస్తూ వీటి పట్ల విద్యార్థులు నైపుణ్యత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎండి రఘునాథరెడ్డి, కరస్పాండెంట్ వికె పద్మావతి, డైరెక్టర్ శ్రీవాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ సూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నానో ఎరువులు రైతులకు ఉపయుక్తం

గుత్తి, నవంబర్ 25 ప్రభాతవార్త

రైతులు తమ పొలాల్లో భూసారపరీక్ష నిర్వహించుకుని తద్వారా నానో యూరియా, డిఏపిలను వాడడం వల్ల అధిక దిగుబడి లభిస్తుందని తద్వారా ఆర్థికాభివృద్ధి సాధ్యమని జిల్లా వ్యవసాయాధిఆకరి ఉమామహేశ్వరి పేర్కొన్నారు. మండలంలోని బసినేపల్లి గ్రామంలో శనివారం భారత సంకల్పయాత్ర కార్యక్రమాన్ని పురస్కరించుకుని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ద్రవపదార్థంలో వున్న ఎరువులు, పిచికారి మందులను డ్రోన్ల ద్వారా పిచికారి చేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. ఈ కార్య క్రమంలో ఎడిఎ వెంకటరాముడు, ఎఒ ముస్తాక్‌అహమ్మద్, సంజయ్, చౌగలే, సుభాష్‌రెడ్డి, పాల్గొన్నారు.


పిచికారిని ప్రయోగాత్మకంగా ప్రదర్శిస్తున్న దృశ్యం

# రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించిన 8,660 కోట్లు తిరిగి రాబట్టాలి

తాడిమర్రి, నవంబర్ 25 ప్రభాతవార్త



సర్పంచుల సమావేశంలో మాట్లాడుతున్న సంఘం అధ్యక్షులు

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పంపిన 8,660 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి తమ అవస రాలకు వాడుకుందని ఈ మొత్తాన్ని తిరిగి సర్పంచుల అకౌంట్ల కు జమా అయ్యేలా చేయాలని అనంతపురం ఉమ్మడి జిల్లాల సర్పంచుల సంఘం అధ్యక్షులు గో నుగుంట్ల భూషణ అన్నారు. శనివారం తిరుపతిలో జరిగిన పంచాయితీ రాజ్ ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో జాతీయ అధ్యక్షులు బాబు రాజేంద్ర ప్రసాద్ అధ్వర ంలో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న గోనుగుంట్ల భూషణ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ కేంద్ర ప్రభుత్వం గ్రామ సర్పంచులకు పంపించిన ఈ మొత్తాలను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అ డ్డగోలుగా ఈ మొత్తాన్ని కాజేశారని, తద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. గ్రామీణ ప్రాంతాలే దేశానికి పట్టుకొమ్మలని డంబీకాలు పలికే ముఖ్యమంత్రి ఈ డబ్బు కాజేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామ్, అమిత్‌షాలు చొరవ తీసుకుని ఈ డబ్బును సర్పంచుల ఖాతాల్లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంతా జరుగుతున్న బిజెపి అధ్యక్షులు కానీ, బిజెపి ఎంపిలు కానీ ఈ మొత్తాన్ని తిరిగి రాబట్టడానికి ఎందుకు ప్రయత్నం చేయలేదో అర్థం రావడం లేదన్నారు. తాము ఢిల్లీ స్థాయిలో అనేక సార్లు ధర్నాలు చేసినా ప్రయోజనం కనపడలేదన్నారు. ఇప్పటికైనా ఆ మొత్తాలు వచ్చేలా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మి ముత్యాలు రావు వేలూరు రంగయ్య, అనేక మంది సర్పంచులు పాల్గొన్నారు.

# పూల ఓబయ్య పల్లిలో జూదరులు అరెస్టు

తాడిమర్రి, నవంబర్ 25 ప్రభాతవార్త


అరెస్టు చేసిన జూదరులను చూపుతున్న పోలీసులు

తాడిమర్రి మండలం పూల ఓబయ్య పల్లిలో జూదం ఆడుతున్న 5 మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ నాగస్వామి తెలిపారు. మురళీ, నారాయణ స్వామి, ముత్యాలప్ప, రామచంద్ర, ఓబిరెడ్డి, వీరేందర్‌లు పేకాట ఆడుతుండగా అందిన సమాచారం మేరకు ఆకస్మికంగా దాడులు జరిపి వీరి నుంచి రూ.7260 స్వాధీనం చేసుకుని వీరి నుంచి 5 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ చంద్రశేఖర్‌రెడ్డి, కానిస్టేబుళ్లు రమేష్, రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# రొద్దంలో కనకదాసు విగ్రహం ఊరేగింపు

- ఊరేగింపులో పెద్ద ఎత్తున పాల్గొన్న కురుబలు

రొద్దం, నవంబర్ 25 ప్రభాతవార్త


కనకదాసు విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకుపోతున్న కుల పెద్దలు

కనకదాసు జయంతిని పురస్క రించుకుని రొద్దం లో కనకదాసు విగ్రహానిన ఊరేగిం చారు. ఈ సంద ర్భంగా ఉదయాన్నే వెంకటేశ్వరస్వామి పెద్ద ఆంజినేయ స్వామి ఆలయాల్లో మహిళలు, కుల పెద్దలు ప్రజలు నిర్వహించి విగ్రహాన్ని పుర వీధుల గుండా ఊరేగిస్తూ బాణాసంచా పేల్చుతూ డప్పులు మోగించడం జరిగింది. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న భక్తాదులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా కురుబ కులస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే సుధాకర్

అమరాపురం,నవంబర్ 25,ప్రభాతవార్త:


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దృశ్యం

మడకశిర నియోజక వర్గంలో ప్రజల ఆశీస్సుల కోసం ముందడుగు కార్యక్రమాన్ని సిడబ్ల్యుసి సభ్యులు మాజీ మంత్రి రఘువీరా రెడ్డి ఆశీస్సులతో ప్రతి పల్లె పల్లెను తిరుగుతున్నట్లు సత్య సాయి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సుధాకర్ తెలిపారు.ప్రజలకు అండగా కాంగ్రెసన పార్టీ ఎల్లప్పుడు ఎంటుందనే భావన నేటికి కూడా ప్రజల్లో ఉందని ఇందుకు నిదర్శనం నాడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పనులే లన్నారు.మండల పరిధిలో వి.ఆగ్రహారం, వలస,తమ్మడేపల్లి గ్రామ పంచాయితీలలో కాంగ్రెస్ పార్టీ ముందడుగు కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు గురుమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలకు చేయూతనందించాలని లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ అలోచించిందన్నారు.దీన్ని దృష్టిలో ఉంచుకోని రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు హేమవతి నాగరాజు,మాజీ సర్పంచ్ హనుమంతరాయ,మాజీ ఎంపిటిసి రంగారెడ్డి,హేమరాజు,విశ్వనాథ్,హనుమంతరాయ పాల్గొన్నారు.

# స్త్రీ, పురుషులందరూ సమానమే..

కనగానపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో శనివారం మండల వీరబ్రహ్మేంద్ర సమైఖ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో మానవహారం ఏర్పడి మహిళలు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ క్రాంతి పథకం ఏపిఎం హేమలత మాట్లాడుతూ.. స్త్రీ, పురుషులు ఇద్దరు సమానమని పురుషుడు గొప్ప స్త్రీ తక్కువ అని మాట్లాడకూడదని స్త్రీలను గౌరవించి మాట్లాడాలని అలాగే చిన్న పిల్లలకు బాల్య వివాహాలు చేయకూడదని అన్నారు. అలాగే పురుషులు కూడా స్త్రీలను మించించకుండా చూసుకోవాలని అలాగే ఆడపిల్లలు పుడితే వారిని మగ పిల్లతో సమానంగా చదివించి గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసిలు చంద్రచారి, రాయప , సుగుణ, చంద్రప్ప, అంజప్ప, ఆనిమేటర్లు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# ఈ నెల 28న జిల్లా ఎలక్షన్‌రోల్ అబ్జర్వర్ డి.మురళీధర్ రెడ్డి రాక

పుట్టపర్తి, నవంబర్ 25, ప్రభాతవార్త

ప్రత్యేక ఓటరుజాబితా సవరణ కార్యక్రమం 2024లో భాగంగా ఈ నెల 28వ తేదిన ఎలక్షన్‌రోల్ అబ్జర్వర్,ఆంధ్రప్రదేశ్ వైద్యసవేలు, మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ వైస్‌ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డి.మురళీధర్ రెడ్డి జిల్లాకు రానున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28వ తేది మధ్యాహ్నం 03:00 గంటలకు ఆయన జిల్లాకు చేరుకొని పలుచోట్ల ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పరిశీలించినున్నటుల తెలియజేశారు.

## ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

-ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 25 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మున్సిపాలిటీలోని పారిశుద్ధ్య కార్మికులకు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం తెల్లవారుజామునే పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికుల మస్టర్‌రోల్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆయన వారికి సూచించారు.

## బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ



కార్యక్రమంలో పాల్గొన్న వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్లు

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 25 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని 9వవార్డు శ్రీరాములుపేట, అన్నపూర్ణ థియేటర్ ప్రాంతాల్లో శనివారం బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన మున్సిపల్ వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అమలు చేయనున్న మేనిఫెస్టోను వివరిస్తూ ప్రజలకు తెలియచేశారు. ఈ కార్య క్రమంలో పెద్దఎత్తున టిడిపి నాయకులు, కో అప్షన్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ



కిట్లను అందచేస్తున్న డాక్టర్ శివసాయి

యల్లనూరు, నవంబర్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శివసాయి ఆధ్వ్యర్యంలో టిబి రోగులకు శనివారం న్యూ ట్రిషన్ కిట్లను అందచేశారు. ఇందులో భాగంగా కందిపప్పు, వేరుశనగపప్పు, రాగిపిండి, నూనె తదితర సరుకుల కిట్లను పవర్‌గ్రిడ్ కార్పోరేషన్ వారు పంపిణీ చేయడం జరిగింది. వెన్నపూసపల్లి సచివాలయంలో ఇద్దరు. 85 నిట్లూరు సచివాలయంలో ఒకరికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి టిబి సూపర్‌వైజర్ సునిల్‌కుమార్, శ్రీనివాసులు, హెల్త్ ప్రొవైడర్ శృతి, ఆరోగ్య కార్యకర్తలు స్నేహలత, ఎస్తేరురాణి, సూపర్‌వైజర్ హాజివలి, సిహెచ్‌ఓ మధుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

**తిమ్మంపల్లి పిహెచ్‌సిలో :** ప్రధానమంత్రి టిబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పవర్‌గ్రిడ్ కార్పోరేషన్ వారు పంపిణీ చేసిన పౌషకాహార సరుకులను 10 మంది క్షయవ్యాధిగ్రస్తులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి టిబి యూనిట్ సీనియర్ సూపర్‌వైజర్ సునీల్, సిహెచ్‌ఓ లక్ష్మినారాయణమ్మ, సూపర్‌వైజర్లు రాము, విజయలక్ష్మి, ఫార్మసిస్ట్ బాబురావు, ఎఎన్‌ఎంలు వెంకటలక్ష్మి, పద్మావతి, ఎల్‌టి హరి, శ్రీనివాసులు, హెల్త్ అసిస్టెంట్లు భాస్కర్, ప్రతాప్‌రెడ్డి, దిలీప్, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక, మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి



మాట్లాడుతున్న సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవియాదవ్

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 25 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నానది నుండి అక్రమంగా తరలిస్తున్న వారితో పాటు కొండలు తవ్వి మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో శనివారం తాడిపత్రి గనులు భూగర్భశాఖ ఎడి నాగయ్యకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవియాదవ్ మాట్లాడుతూ కొందరు నాయకులు ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని అక్రమంగా పెన్నానది నుండి ఇసుక తరలించడంతో పాటు తాడిపత్రి రూరల్ పరిధిలోని ఆలూరుకోన, హాజివలిదర్గా, ఓబులేసుకోన పుణ్యక్షేత్రాలు కలిగిన కొండ మట్టిని అడ్డగోలుగా మట్టిని తరలిస్తూ అక్రమ ఆస్తులను కూడపెట్టుకుంటున్నారన్నారు. ఈ కొండల వల్ల అనేక మూగజీవాలైన మేకలు, గొర్రెలు, ఆవులు, బర్రెలకు మేపుకుంటారన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అధికారపార్టీ అక్రమార్కులు ఇష్టానుసారంగా కొండల మట్టిని తరలిస్తున్నారన్నారు. ఇంత జరుగుతున్నా స్థానిక అధికారులు, రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటికి జరిమానా రూపంలో డబ్బులు వసూలు చేయాలని ఆయన కోరుతూ వినతిపత్రం అందచేశారు. ఈ కార్య క్రమంలో నాగేంద్ర, రమణ, రామకృష్ణ, ఉమాగౌడ్, శ్రీనివాసులు, రత్నమయ్య, హాజివలి, సంజన, తదితరులు పాల్గొన్నారు.

## రైలుకిందపడి వృద్ధుడు ఆత్మహత్య

తాడిపత్రిరూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పుట్లూరురోడ్డులోని రైల్వేట్రాక్‌పై నందలపాడుకు చెందిన కాయపాటి చిన్ననారాయణ (80) అనే వృద్ధుడు రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. అనారోగ్యంతో బాధపడుతూ మతిస్థిమితం లేక రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జిఆర్‌పి ఎస్‌ఐ నాగప్ప తెలిపారు. సంఘటనా స్థలాన్ని జిఆర్‌పి ఎఎస్‌ఐ ప్రసాద్, కానిస్టేబుల్ నరసింహులు పరిశీలించారు.

## మహిళా స్విమ్మర్ రజనికి రాష్ట్రస్థాయి ప్రశస్తి ప్రదానం



బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా ఈత క్రీడాకారిణి రజనిలక్కను సన్మానిస్తున్నప్పటి దృశ్యం

బళ్లారి, నవంబర్25, ప్రభాతవార్త

పిల్లల సంక్షేమరంగంలో అపారమైన సేవలు అందించిన వ్యక్తులకు ఇచ్చే రాష్ట్రస్థాయి ప్రశస్తికి బళ్లారికి చెందిన మహిళా ఈత క్రీడాకారిణి, కోచ్ రజనీలక్క ఎంపికయ్యారు. బెంగళూరులో రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బెంగళూరు కబ్బన్‌పార్కు జవహార్ బాలభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రజనీలక్కను రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ అభివృద్ధిశాఖ మంత్రి లక్ష్మి హెబ్బాళ్కర్ రాష్ట్రస్థాయి ప్రశస్తిని అందజేసి సన్మానం చేశారు. రజనీలక్క ఈత క్రీడాకారిణిగా జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలోనూ వివిధ స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొని బళ్లారి జిల్లాకు పేరు, ప్రతిష్టలు తీసుకొచ్చారని చెప్పారు. వయస్సు పైబడిన దివ్యాంగులకు, మహిళలకు నేటికీ ఉచిత స్విమ్మింగ్ శిక్షణ ఇస్తున్నట్లు, 2008 నుంచి ఇప్పటివరకు 3 వేల మంది పిల్లలు, పెద్దలకు స్విమ్మింగ్‌లో శిక్షణ ఇచ్చారని తెలిపారు. శిక్షణ పొందిన అనేకమంది పిల్లలు జాతీయ, అంతర్జాతీయస్థాయిలో స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారని, అందుకు కారణం రజనీలక్క అని ప్రశంసించారు. పిల్లల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను చేపట్టడంతోపాటు పిల్లల క్షేమాభివృద్ధికి శ్రమిస్తున్న రజనీలాంటి ఆదర్శనీయులు పలువురికి స్ఫూర్తిదాయకమన్నారు. రజనీ సేవలను గుర్తించి ప్రభుత్వం వ్యక్తి విభాగంలో రాష్ట్రస్థాయి ప్రశస్తిని ఇచ్చి గౌరవిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంలో యువ సబలీకరణ క్రీడాశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర, స్థానిక ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్ బండారు, జెడ్పీ సీఈఓ రాహుల్‌శరణప్ప సంకనూరు, అసిస్టెంట్ కమిషనర్ హేమంత్‌కుమార్, ఏడీసీ మహ్మద్‌జుబేరాలు అభినందనలు తెలిపారు.

## తోటి కళాకారుల్ని ప్రోత్సహించాలి

- కర్ణాటక సంభ్రమ-50 కార్యక్రమంలో విశ్రాంత అధికారి చోరనూరు కొట్రప్ప



కర్ణాటక సంభ్రమ-50 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రాఘవ మెమోరియల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు కె.చెన్నప్ప తదితరులు

బళ్లారి, నవంబర్25, ప్రభాతవార్త

స్థానిక రమేష్‌గౌడ పాటిల్ కళాట్రస్టుచే కర్ణాటక సంభ్రమ-50 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని రాఘవ మెమోరియల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు కె.చెన్నప్ప ప్రారంభించి కళలు, సాంస్కృతిక కార్యక్రమాలకు కన్నడ-సంస్కృతిశాఖ వివిధ రీతుల్లో సహాయ పడుతున్నదని, కళాకారులకు వివిధ శిక్షణశిబిరాలు నిర్వహించి ఉత్తమరీతిలో వారిని కళాకారులుగా తీర్చిదిద్దే కార్యం చేపడుతుండడం సంతోషదాయకమని చెప్పారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సంబంధితశాఖ విశ్రాంత అధికారి చోరనూరు కొట్రప్ప, బళ్లారి అన్ని కళలకు పుట్టినిల్లు అని సాహిత్య, సంగీత, నాటక, నృత్య, జానపద రంగాలకు చెందిన అందరూ కళాకారులు రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో పేరు, ప్రఖ్యాతలు పొంది జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చారని, అయితే తమ కళా ప్రతిభను నేటి యువ కళాకారులకు శిక్షణ కల్పించి ప్రోత్సహించాలని, వారి ఎదుగుదలకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. రంగస్థలాన్ని నమ్ముకొని తమ జీవితాన్ని కళలకు అంకితం చేసిన కళాకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం, సంఘ సంస్థలు ముందుకు రావాలని చెప్పారు. రైల్వే పోరాట క్రియాసమితి అధ్యక్షుడు కె.ఎం.మహేశ్వరస్వామి, రాఘవ మెమోరియల్ అసోసియేషనన గౌరవ కార్యదర్శి ఎన్.ప్రకాష్, కళాకారులు పురుషోత్తంహంద్యాళ్, రంగతోరణ జాయింట్ సెక్రటరీ అడవిస్వామి, బయ్యలాట కళాకారుడు హెచ్.తిప్పేస్వామి, ట్రస్టు కార్యదర్శి రమేష్‌గౌడ పాటిల్ తదితరులు కళాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంలో అక్షయ బృందంతో సామూహిక నృత్య ప్రదర్శన హెచ్‌ఎం అమరేశ బృందం కళాకారులతో ద్రౌపది వస్త్రాపహరణ అనే కన్నడ నాటక ప్రదర్శన ప్రేక్షకులను రంజింపజేసింది.

## యాత్రికులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ

యాడికి, నవంబర్ 25 ప్రభాతవార్త



యాత్రికులకు భోజనం ప్యాకెట్లు అందచేస్తున్న పరిమి విక్రం

మహారాష్ట్రలోని పండరీపురం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుమల తిరుపతి దేవ స్థానానికి పాదయాత్రగా వెళుతున్న భక్తులకు రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమం నిర్వాహకులు పరిమి కృష్ణవేణి, పరిమి విక్రంలు శనివారం భోజనం ప్యాకెట్లు అందచేశారు. మొక్కు బడిగా ప్రతి ఏడాది కార్తీక మాసంలో పాదయాత్రగా తిరుమల తిరుపతి దేవస్థానానికి చేరుకుని స్వామివారి సేవలో పాల్గొంటామని వారు పేర్కొన్నారు.

## జగనన్న లేఅవుట్‌కు సర్వం సిద్ధం



జగనన్న లేఅవుట్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న తలారి నాగేష్

యాడికి, నవంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామం ఆదర్శ పాఠశాల సమీపంలో శనివారం సర్పంచు తలారి అరుణ నాగేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాలతో అర్హులైన నిరుపేదలకు ఇళ్లు నిర్మించాలన్న మహోన్నత ఆశయంతో జగనన్న లేఅవుట్ ఏర్పాటు చేస్తున్నట్లు మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి తెలిపారు. వారంలోపు జగనన్న లేఅవుట్‌లో ఇంటి పట్టాల కొలతలు, నెంబర్ రాళ్ల పాతడం, సచివాలయం సర్వేయర్లతో ఇప్పటికే సర్వే నిర్వహించినట్లు, మొత్తం జగనన్న లేఅవుట్ బౌండరీ నెంబర్లు ఏర్పాటు చేస్తున్నట్లు సచివాలయం కన్వీనర్లు తెలిపారు. ప్రస్తుతం 118 మందికి ప్రభుత ం ఇంటి పట్టాలు మంజూరు చేసినట్లు వారితో పాటు ఇంకను అర్హులైన వారికి తప్పకుండా ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇంటి గృహాలను కూడా నిర్మిస్తామని వైకాపా సమన్వయకర్త తలారి నాగేష్ పేర్కొన్నారు.

## విధుల్లో అలసత్వం వహిస్తే.. చర్యలు తప్పవు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

కదిరి, నవంబర్ 25 ప్రభాతవార్త

విధుల్లో అలసత్వం వహిస్తే క ఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి సచివాలయ సిబ్బందికి హెచ్చరించారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎమినిటీ ప్లానింగ్ కార్యదర్శిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరు అయిన పనులపై ఆరాతీశారు. వార్డుల వారీగా అడిగి తెలుసుకున్నారు. ప్రారంభం కాని చోట వెంటనే పనులను ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పేదల ఇంటి స్థలాలకు సంబంధించి నిర్లక్ష్యం వహిస్తే.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా సాధిక్, వైకాపా కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ ధర్నాకు తరలి రావాలి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు గౌస్ లాజం

కదిరి, నవంబర్ 25 ప్రభాతవార్త

విజయవాడలో డిసెంబర్ 9వ తేదిన డిటిఎఫ్ ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు గౌస్ లాజం తెలిపారు. శనివారం ఆయన ఇక్కడ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కరించాలని డిఎ బకాయిలు, పెండింగ్‌లో ఉన్న పిఎఫ్ లోన్లు, పాప్ పైనల్ పేమెంట్లు, ఏపిజిఎస్‌ఐఐ రుణాలు తదితర అంశాలపై ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఎల్గొని జయ ప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మౌలాలి, శ్రీనివాసులు, రామకృష్ణ, వీర, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న అంజినప్ప

నల్లచెరువు, నవంబర్ 25, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో వాచ్మెన్‌గా విధులు నిర్వహిస్తున్న టి.ఆంజినేయులు ఆకస్మికంగా మరణించడంతో అతని కుటుంబానికి నల్లచెరువు కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆర్. అంజినప్ప మృతుని భార్య కళావతికి రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ చేసిన సేవలు మరువలేనివని దీన్ని దృష్టిలో ఉంచుకొని ఆయన కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం చేశామన్నారు. సొసైటీలో పనిచేస్తూ ఎంతో వినయంగా ఉండే ఆంజినేయులు చనిపోవడం సొసైటీకి ప్రజలకు తీరని లోటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరవాండ్లపల్లి నరసింహులు, రెడ్డెప్ప, పిచ్చుక ఆంజినేయులు, వెంకటరెడ్డి, గోవింద్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

అమడగూరు, నవంబర్ 25 ప్రభాతవార్త



కరపత్రాలను అందచేస్తున్న టిడిపి నాయకులు

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. శనివారం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని మండలంలోని కందుకూరుపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం, జనసేన ఉమ్మడి మేనిఫెస్టో సూపర్‌సిక్స్‌లో పొందుపర్చిన మహాశక్తి, అన్నదాత, యువగళం, బిసి చట్టం, ఇంటింటికి మంచినీరు, పూర్ టు రిచ్ పథకాల గురించి గ్రామ ప్రజలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపి, జనసేన ప్రభుత్వాన్ని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు కమ్మల సుబ్బయ్య, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులునాయుడు, బూత్ కన్వీనర్ ఆదినారాయణ, తేదేపా నాయకులు రాజప్ప, ఉత్తప్ప, విశ్వనాథ్, మాజీ డీలర్ ప్రసాద్, యూనిట్ ఇన్‌చార్జ్, మధు, తిరుపాల్, ఆపరేటర్ చిన్న, రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.

## జెండర్ ఆధారిత హింసపై ప్రత్యక్ష ప్రసారం



ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న మహిళలు

ఓబుళదేవరచెరువు, నవంబర్ 25, ప్రభాతవార్త

జెండర్ ఆధారిత హింసపై కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీలో శనివారం నిర్వహించిన జెండర్ క్యాంపెయిన్ నాయి చట్నా 2.0 ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని స్థానిక పల్లవి మండలి కార్యాలయంలో మహిళ సంఘ సభ్యులు, వెలుగు సిబ్బంది వీక్షించారు. ఈ కార్యక్రమాన్ని సెర్ప్ ఏపి సిఈఓ ఇంతియాజ్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్, సత్యసాయి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ నర్సయ్య, ఏరియా కోఆర్డినేటర్ రామ్మోహన్‌ల ఆదేశాల మేరకు ఆన్‌లైన్ లింక్ ద్వారా మండల సమాఖ్యలో వీడియో వీక్షణం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నేటి నుండి డిసెంబర్ 22వ తేదీ వరకూ దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ, అన్ని జిల్లాల్లోను లింగ వివక్షత, బాల్య వివాహాలు, మహిళలు ఎదుర్కొంటున్న అనీమియా, బాలికల ఉన్నత చదువులకు సంబంధించి అంశాలపై అవగాహన కార్యక్రమాలు ప్రసారం చేస్తారని ఏపియం రమణప్ప తెలిపారు. అంతే కాకుండా మహిళా సంఘాలు, గ్రామ సంఘాలు ద్వారా సమావేశాలు ఏర్పాటు చేసి వివరించడం జరుగుతుందన్నారు. అనంతరం పల్లవి మండలి సమాఖ్య కారా ్యలయం వడ్డివారిపల్లి నుండి మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్ వరకూ ర్యాలి నిర్వహించారు. అనంతరం జెండర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏపియం రమణప్ప, సీసిలు, ఎఫ్‌పీఓ, ఎల్‌సి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సత్యవతి, ఎమ్‌ఎస్‌ఈసీ సభ్యులు, వీఓఏలు పాల్గొన్నారు.

## స్త్రీ హింస నిరోధంపై ర్యాలీ



మానవహారంగా ఏర్పడిన దృశ్యం

అమడగూరు, నవంబర్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలో శనివార ం స్త్రీ హింస నిరోధంపై ర్యాలీ నిర్వహించారు. అమృత మండల సమాఖ్య ఆధ్వర్యంలో జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కార్యాచరణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం గోపాల్, మండల సమాఖ్య పాలకవర్గం, సిసిఎస్, ఎంఎస్‌ఎ, విఓఎలు, ఎంఇఓ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, స్కూల్ టీచర్లు, పాల్గొన్నారు.

## ఘనంగా ఆలయంలో పూజలు



అమడగూరు, నవంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని ఏ.కొత్తపల్లి బొబ్బిలి కోట గ్రామంలో శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన కుమ్మర రవణప్ప కుటుంబసభ్యులు స్వామివారిని నూతన వస్త్రాలను సమర్పించారు. హాజరైన భక్తులకు అర్చకులు గురుదత్త తీర్థప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో పొట్టా జయదేవరెడ్డి, ఒకె రమేష్, ఉమాదేవి, శంకరా, లక్ష్మీదేవి, చేలూరు లక్ష్మి, కె.సుమతి, వైష్ణవి, శ్రావణి, నందీష్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినోత్సవం





అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలనపై అవగాహన ర్యాలీ, మానవహారం పాటించి నినాదాలు చేస్తున్న పాఠశాల విద్యార్థినీలు

నల్లచెరువు, నవంబర్ 25, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఆర్‌డిటి సంస్థ ఆద్వర్యంలో అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని ఎటిఎల్ సుకన్య, ఆర్‌డిటి సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ విధ్యార్థులచే 42వ జాతీయ రహదారిపై నినాదాలు పలుకుతూ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా కస్తూర్భా గాంధీ విధ్యార్థినీలు కరాటే, యోగా లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మహిళలు అన్నిరంగాలలో ముందుండాలని, సమాజంలో ఎదుర్కొంటున్న అనేక సమస్యల పట్ల అవగాహన కార్యక్రమం, మహిళలకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు మహిళలకు చైతన్యవంతం చేయడానికి ఆర్‌డిటి సంస్థ ముందుంటుందని ఎటిఎల్ సుకన్య తెలిపారు. అనంతరం మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని స్థానిక గీతా మందిరం నందు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపిడిఓ శకుంతల హాజరై మాట్లాడుతూ కుటుంబంలో భార్య భర్తలు ఇద్దరూ ఒకరికొకరు అర్థం చేసుకొని ఇంటి పనుల్లో కూడా ఆడవాళ్ళకు సహాయపడాలని, ఆడ పిల్లలను మగ పిల్లలను సమానంగా పెంచాలని, సమాన హక్కులు ఉంటాయని, కుటుంబంలో పెద్దవారు చిన్న వయస్సు పిల్లలకి పెళ్ళిళ్లు చేయడం వంటివి నేరమని, ప్రజల్లో మార్పు రావాలని ఆర్‌డిటి సంస్థ మహిళలను చైతన్యవంతం చేయడానికి ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా రీజనల్ డైరెక్టర్ శాంతమ్మ మాట్లాడుతూ ఆర్‌డిటి సంస్థ అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు మహిళలు జీవన విధానం ఎలా గడుపుతారో మహిళలపై జరుగుతున్న హింస, అహింసలను ఎదుర్కొవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలు పోషించడంలో చాలా కీలకమైనదని, పిల్లలు తప్పుదోవ పట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రతి రోజు పిల్లల యొక్క వారి ప్రవర్తనలను, మార్పులను గమనించి తల్లిదండ్రులు దృష్టి పెట్టాలనీ, ప్రతి ఒక్క తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని, ఆడపిల్లలను అన్నిరంగాలలో ముందుకు పోయే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిటి సిబ్బంది సిఓ నారాయణస్వామి, సిఓలు అంజి, మస్తాన్, కుసీదా, కౌన్సిలర్లు పుష్ప,పర్వీన్, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ శకుంతల, రీజనల్ డైరెక్టర్ శాంతమ్మ

